క్లుప్తంగా

నేడు ఉత్తరద్వార దర్శనం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శనివారం ఉత్తర ద్వార దర్శనం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్తర ద్వార దర్శ నం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ముక్కోటి ఏకాదశి వేడుకలకు రావాలని ఆహ్వానం



లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఈఓ

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో శనివారం నిర్వహించే ముక్కోటి ఏకాదశి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఈఓ రామకృష్ణారావు, అధికారులు శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యాదాద్రీశుడి లడ్డూ ప్రసాదం అందజేసి, శ్రీస్వామి వారి శేషా వస్త్రంతో సన్మానించారు.

ఉచిత వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాకలో శుక్రవారం హైదారాబాద్‌కు చెందిన కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. అదే విధంగా సంస్థాన్ నారాయణపురంలో చౌటుప్పల్‌కు చెందిన లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో 400 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స ర్పంచ్ సామల భాస్కర్, సైదులు, వైద్యులు సయ్యద్‌కుమార్, శివకుమార్, ప్రదీప్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : ఐఎన్‌టీయూసీ అనుబంధ ఆశావర్కర్ల సమావేశం శుక్రవారం భువనగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎండీ.ఫర్హత్ , ఉపాధ్యక్షురాలిగా అనిత, ప్రధాన కార్యదర్శిగా వరలక్ష్మి, అమృత, ఆర్‌గీత, కోశాధికారిగా సుగుణ, సరితలను ఎన్నుకున్నారు.

పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడిగా భిక్షపతి

మోత్కూరు : పద్మశాలీ సంఘం మోత్కూరు పట్టణ అధ్యక్షుడిగా పోచం భిక్షపతి ఆధ్వర్యంలోని కమిటీని ఆమోదించామని పద్మశాలి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు వల్లందాస్ ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మోత్కూరులో పోచం భిక్షపతి అధ్యక్షతన జరిగిన పట్టణ పద్మశాలీ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య, బింగి వైకుంతం, ఎర్రకుంట వెంకటేషం, పోచం కన్నయ్య, గంగుల రాములు, పాశికంటి లక్ష్మినర్సయ్య, మంచె గోవర్ధన్, గుండు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూరు(ఎం): కరోనా కేసులు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి విలియం కేరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో హెల్త్ అసిస్టెంట్‌లు సత్యానందం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వన నర్సరీ పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలోని వన నర్సరీని శుక్రవారం ఎంపీడీఓ నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిలువెరు ఎల్లయ్య, కార్యదర్శి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి షబ్బీర్ అలీని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజహార్, ఆబేద్ అలీ, మాజీ కౌన్సిలర్ లయిక్ అహ్మద్, సయ్యద్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ సభల్లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా, ఆయా పద్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని వినతి

చౌటుప్పల్ : పట్టణంలోని 113, 114 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమికి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణ కేంద్రానికి చెందిన తొర్పునూరి రవిగౌడ్ శుక్రవారం ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. సంబంధిత భూమికి సేత్వార్, టిప్పన్ ప్రకారంగా హద్దులు నిర్ధారించాలని వినతిపత్రంలో కోరారు.

ముప్పున్నా.. ఏదీ కనువిప్పు!

- ప్రమాదకరంగా విద్యుత్ లైన్లు
- కాలం చెల్లిన స్తంభాలు, చేతికందే ఎత్తులో తీగలు
- భయాందోళనలో రైతులు
- చోద్యం చూస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలో విద్యుత్ లైన్‌లు అస్తవ్యస్తంగా మారాయి. శిథిలావస్థకు చేరిన స్తంభాలు, చేతికందే ఎత్తులోనే తీగలు ఉండడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. స్తంభాలు ఎప్పుడు విరిగి పడతాయో తెలియని పరిస్థితి నెలకొంది. పాడి పశువులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన తీగలు, స్తంభాలను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ట్రాక్టర్లు, యంత్రాలకు తాకుతున్న తీగలు

వ్యవసాయ బావుల వద్ద చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. నాట్లు వేసే సమయంలో రైతులు ట్రాక్టర్లతో దుక్కులు దున్నిస్తుంటారు. వరి కోతలకు యంత్రాలను వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో తీగలు తాకి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

శిథిలావస్థలో స్తంభాలు

పొలాల వద్ద విద్యుత్ స్తంభాలు కాలంచెల్లడంతో శిథిలావస్థకు చేరాయి. వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉండగా విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారు. కళ్లెదుటే ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

మండలంలో ఇలా..



పాతగుండ్ల పరిధిలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

- యాదగిరిగుట్ట పరిధిలోని తాళ్ల ఉప్పల్‌రెడ్డి వ్యవసాయ బావి వద్ద విద్యుత్ స్తంభాలు ధిథిలావస్థకు చేరాయి.
- మల్లాపురం పరిధిలోని గోశాలలో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ఉన్నాయి.
- వంగపల్లిలో కానుగు శ్రీశైలం వ్యవసాయ బావి పరిధిలో తీగలు మృత్యుపాశాల్లా మారాయి.
- పెద్దకందుకూరు–తాళ్లగూడెం వెళ్లే రహదారి పక్కన విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి.
- రామాజీపేటలో మక్కల దుర్గయ్య వ్యవసాయ బావి వద్ద ట్రాన్స్‌ఫార్మర్ తీగలు చేతికి తాకుతున్నాయి.



వంగపల్లిలో చేతికి తాకే ఎత్తులో ఉన్న తీగలు

తీగలు చేతికి తాకుతున్నాయి



మా పొలంలో చేతికందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగలు ఉన్నాయి. పొలంలో నాట్లు వేసే సమయంలో, కోతలు కోసేటప్పుడు భయాందోళకు గురవుతున్నాం. పశువులు ప్రమాదాల బారిన పడుతున్నాయి. విద్యుత్ అధికారులకు చెప్పినా మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలి.

– మక్కల దుర్గయ్య, రామాజీపేట

అధికారులే బాధ్యత వహించాలి



మా వ్యవసాయ పొలం మధ్యలో 11 కేవీ స్తంభం శిథిలావస్థకు చేరింది. కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించాం. సమస్యను ఏఈ దృష్టికి కూడా తీసుకెళ్లగా డిపార్ట్‌మెంట తరఫున ఒక స్తంభం ఇస్తాం.. మమ్మల్నే నాటుకోవాలని సలహా ఇచ్చాడు. పశువులకు లేదా మనుషులకు ఎటువంటి ప్రమాదం జరిగినా అధికారులే బాధ్యత వహించాలి.

– తాళ్ల ఉప్పల్ రెడ్డి, రైతు, యాదగిరిగుట్ట

12 మందికి ఇద్దరే హాజరు!

- కోరం లేక భువనగిరి కౌన్సిల్ సమావేశం వాయిదా
- టూర్‌కు వెళ్లిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు
- చైర్మన్, వైస్ చైర్మన్ మాత్రమే హాజరు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ సాధరణ కౌన్సిల్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ సమావేశం జరిగింది. 35 మంది సభ్యులకు 12 మంది హాజరైతేనే మున్సి పల్ సమావేశం నిర్వహిస్తారు. అయితే ఈ సమావేశానికి బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు అందే శంకర్, ఏవీ కిరణ్‌కుమార్తో పాటు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యలు మాత్రమే హాజరుయ్యారు. ముందుగా కమిషనర్ భట్టు నాగిరెడ్డి కోరం లేనందున అర గంటల వాయిదా వేశారు. మరోసారి సమావేశం ఏర్పాటు చేసిన కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు. భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు మున్సిపాలిటీ విలీన గ్రామం రాయిగిరి గ్రామాలకు ఇచ్చారని గతంలోనే అనేక సార్లు అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై మున్సిపల్ పాలక పక్ష కౌన్సిలర్లు పలు సందర్భాల్లో విమర్శలు చేశారు. జూన్ 7న చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్యపై అవిశ్వాసం పెట్టాలని అప్పటి కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. కాగా అవిశ్వాసంపై స్టే తెచ్చుకోవడం అవిశ్వాసం ఆగిపోయింది. హైకోర్టులో పలు వాదనలు తరువాత అవిశ్వాసం ఏర్పాటు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడంతో పాటు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో మరో సారి అవిశ్వాసం తెర మీదకు వచ్చింది.

11 మంది టూర్‌కు..

ఈ నెల 22న కౌన్సిల్ సాధారణ సమావేశం ఉన్న నేపథ్యంలో 20 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లలో 11 మంది టూర్ వెళ్లారు. కాగా వీరందరూ మున్సిపల్ సమావేశానికి హాజరు కాలేదు. బీఆర్ఎస్ చెందిన కేవలం ఇద్దరు కౌన్సిలర్లు, చైర్మన్, వైస్‌చైర్మన్ మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. స్థానికంగా పట్టణంలో ఉన్న ఐదు గురు కౌన్సిలర్లు కూడా సమావేశంకు రాలేదు. ముందస్తు ఎత్తుగడలో భాగంగానే 9మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, 5 గురు బీజేపీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశాన్ని బైకాట్ చేశారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

ఆలేరురూరల్ : ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో క్రైస్తవుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ నాగిరెడ్డి, క్రైస్తవుల సంఘం అధ్యక్షుడు డేవిడ్ జ్ఞానకుమార్, ఎంపీపీ అశోక్, గుట్ట ఎంపీపీ శీర శ్రీశైలం, గుట్ట మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్ తదితరలు పాల్గొన్నారు.



క్రిస్మస్ కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే

అక్బరుద్దీన్ ఓవైసీ క్షమాపణలు చెప్పాలి

భువనగిరిటౌన్ : దళిత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మజ్లీస్ పార్టీ నేత అక్బరుద్దీన్ ఓవైసీ వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో భువనగిరిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పిట్టల బాలరాజ్,కొల్లూరి రాజు, సిరికొండ శివకుమార్, గ్యాస్ చిన్నా, కాల్య నాగరాజు, డాకూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

‘తొలి మెట్టు’ను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్‌ఎల్ఎన్ (తొలి మెట్టు)ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ డీఈఓ ఎన్.ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మండల వనరుల కేంద్రం, భవిత కేంద్రం (సీడబ్ల్యూఎస్ఎన్) స్థానిక ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు పాఠశాలలో అమలు జరుగుతున్న తొలి మెట్టు వివరాలను తెలుసుకుని విద్యార్థుల వర్క్ బుక్స్ టీచర్ డైరీ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వివరాలను ప్రధానోపాధ్యాయుడు ఆర్.రవీందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణాదేవి, లలిత, జ్యోతి, లక్ష్మి, ఎంఆర్‌సీ సిబ్బంది ఉమారాణి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోహనాచారి, ఐఆర్‌టీలు షాజహాన్, షబానాలు, మెసెంజర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డీఈఓ ప్రశాంత్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీపీ



మాట్లాడుతున్న ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్

బీబీనగర్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా సాగునీరు అందేలా చూడాలని సూచించారు. అనంతరం అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహా పడిపూజ

భువనగిరి : పట్టణంలో గ్యార నర్సింగ్‌రావు గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ ఇంజనీర్ మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి కుసంగి శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో మహేష్, మురళీ,పలువురు భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడిబజార్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం మహ్మద్ అలీ, మహ్మద్ జానీ సంయుక్త ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

వంటపాత్రల బహూకరణ

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయానికి మిర్యాల వెంకటయ్య–సరిత దంపతులు శుక్రవారం వంటపాత్రలను బహూకరించారు. కార్యక్రమంలో గురుస్వాములు జాల శేఖర్‌రెడ్డి, కాలేరు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

వలిగొండ : దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంపీపీ నూతి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలతో పాటు ఎం. తుర్కపల్లి, సుంకిశాల, వర్కట్‌పల్లి , జాలుకాల్వ పాఠశాలలకు ప్రవాస భారతీయుడు బందారు మయూర్ రెడ్డి అందజేసిన స్మార్ట్ టీవీలను శుక్రవారం అందజేశారు. అనంతరం మయూర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, మొగిలిపాక నర్సింహ, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, రమేష్ ,హనీఫ్ అహ్మద్ ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోతుల విఘ్నేశ్వర్ రావుకు నివాళి

వలిగొండ : మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పోతుల విఘ్నేశ్వర్ రావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమకంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి, మామిండ్ల రత్నయ్య, పల్లెర్ల రామచందర్, రాపోలు పవన్ కుమార్, జక్క స్వామి, ఈసం రాజు, బందెల దేవదాస్, జక్కరాజు, కుసంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాశం పెద్ద శ్రీనివాస్ కుటంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రూ. 33, 500ల నగదు, 100కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, గొడుగు లక్ష్మయ్య, బద్రి బాలరాజు, మహేష్, దయాకర్‌రెడ్డి, గాలయ్య, సుమన్, రాజేష్ పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులకు సాగునీరందిస్తాం

వలిగొండ : సాగు నీటి కాల్వలను పునరుద్ధరించి ఆయకట్టు రైతులకు నీరందిస్తామని ఎంపీపీ నూతి రమేష్ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. భీమలింగం కత్వకు పడ్డ గండ్లను వెంటనే పూడ్చి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరందించి రైతులను ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనర్సింహ, ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

భువనగిరి : పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన గణిత ప్రాజెక్టుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ థామస్ చాకో, ఏఓ రవి,అకాడమిక్ ఇంచార్జి జేష్‌పాటిల్, గణిత ఉపాధ్యాయులు సాయి రాజేందర్,సీతా, విజయలక్ష్మీ,రాధిక, వీణ, సృజన, సింధు, పీఈటీలు శ్రీకాంత్, చంద్రం, లావణ్య పాల్గొన్నారు. స్థానిక సాధన హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ధనాప్‌రెడ్డి, కరస్పాండెంట్ సంగీతలు గణిత ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు స్వప్న, రవి, భవానీ, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత ముగ్గుల పోటీలు, క్విజ్, వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత మేళాను నిర్వహించారు. విద్యార్థులు గణిత ప్రయోగాలను మేళాలలో ప్రదర్శించి తమ ప్రతిభను చాటారు. వివేకానంద హైస్కూల్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఫ్రూట్ కార్నివాల్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నగేష్, కరస్పాండెంట్ తిరుగుల మమతమల్లికార్జున్, అరుణ, విజయ, నర్సిరెడ్డి, శేఖర్, జ్యోతీ, మల్లేశం, స్వామి, అస్మా పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనువాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎం. పద్మ, సిబ్బంది జావెద్ సుల్తానా, స్వరూప, సంధ్యారాణి, భారతమ్మ, సరిత, క్రాంతి కుమారి, అంజుమ్‌ఆరా, స్వప్న, రజిత, మహేశ్వరి, ఉమారాణి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని ముల్కలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పల్ సందిల రాజు గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, బాలకృష్ణ, సంతోషి, రాధా, రాజేశ్వరి శైలజ, లావణ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రామన్నపేట లో..

మోటకొండూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, రఘురాంరెడ్డి, దానయ్య, భూమండ్ల సత్యనారాయణ, భాగ్యశ్రీ, కృష్ణయ్య, వనిత, సునీత పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథన్, ఇంచార్జ్ స్వాతి, ఉపాధ్యాయులు అర్చన, సంధ్యారాణి, సుమతల, సత్య, భాను, పాష, లలిత, శైలజ, ప్రియాంక, లత, సరిత పాల్గొన్నారు.

ఎంపీలను సస్పెండ్ చేయడంపై నిరసనలు



భువనగిరి : నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు



చౌటుప్పల్: నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : పార్లమెంట్‌లో 141మంది ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మున్సిపల్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, దళిత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు, పిట్టల బాలరాజ్, రఫీ ఉద్దీన్ గౌరీ, దాసరి మధు, దర్గాయి దేవేందర్, డాకురి ప్రకాష్ ,గ్యాస్ చిన్న, కలియా నాగరాజు, సాల్వేర్ ఉపేందర్, కొండ శివకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బండారు నర్సింహ, గంగదేవి సైదులు,శ్రీనివాసచారి, గోపగోని లక్ష్మణ్, స్వామి, ఊషయ్య, మదార్, మల్లేష్, గంట్ల బుచ్చిరెడ్డి, యుగేందర్‌రెడ్డి, ఖాసీం, శంకర్‌రెడ్డి, బాలరాజు, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పార్లమెంట్‌లో ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. పార్లమెంట్ సమావేశం నుంచి విపక్షాల సభ్యులను సస్పెండ్ చేసినందుకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కప్రాయపల్లి వద్ద చేపట్టిన రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లెల శ్రీశైలం, పొన్నగాని భిక్షపతి, పంజాల అండాలు, పద్మ, చంద్రారెడ్డి, బుర్ర అనిల్, నవీన్, యాదయ్య పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శుక్రవారం రూ.90 వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మాంధాల రామస్వామి, చిలువేరు నారయణ రెడ్డి, గోలిపల్లి పోషంరెడ్డి, పూడూరి అంజనేయులు, గూడ సింహారెడ్డి, తాళ్ల రవీందర్ రెడ్డి, చీర్ల రాజు, జూపల్లి సురేష్,కరుణాకర్ బాబు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మల్లారెడ్డిగూడెంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, సర్పంచ్ పద్మ, వెంకటేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : ఆశ వర్కర్ల సమస్యలు ప రిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శులు కల్లూరి మల్లేశం అన్నారు. ఆశా యూ నియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కా ర్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కర్ల వెంకటమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, జిల్లా కోశాధికారి పుష్ప,మండల అధ్యక్షురాలు పల్లేపాటి జ్యోతి,నాయకురాలు లింగ లక్ష్మి, కల్పన, మంగమ్మ, పూలమ్మ, సుజాత, మంజుల, శ్యామల, కవిత, జానకి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

రామన్నపేట : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్, సిందం లింగయ్య, శీల నాగభూషణం, దూశర్ల నరేందర్‌రావు, లవణం నరేందర్, కొంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్ : మండల పరిధిలోని దేవలమ్మనాగారం గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దేవాలయ కమిటీ అధ్యక్షుడు వరకాంతం జంగారెడ్డి ఆధ్వర్యంలో గణపతిపూజ, స్వస్తివాచనం, క్షేత్రపాలక ఆంజనేయస్వామి అభిషేకం, ధ్వజారోహణం, సుదర్శన యాగం నిర్వహించారు.

పల్లివాడలో క్రిస్మస్ వేడుకలు

రామన్నపేట : మండలంలోని పల్లివాడ వెస్లీ చర్చిలో శుక్రవారం విలేజ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇండియన్ గాస్పెల్ మినిస్ట్రీ పాస్టర్ మిసాల్ ఉబేద్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అబ్దుల్లాపూర్‌మెట్ గుడ్‌షెపర్డ్ అనాథాశ్రమం విద్యార్థులు జార్జి కిష్టాఫర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కళ్లెం సైదులు సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో విద్యాసాగర్, దొడ్డి జాకోబ్, బాదె భిక్షం, అప్పం సురేందర్, బందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ అన్నారు. దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా స్కూల్ బ్యాగులు, షూ, పాదరక్షలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణలో భాగస్వాములు కావాలి

చౌటుప్పల్ : కుటుంబ నియంత్రణలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్యాధికారి పరిపూర్ణాచారి అన్నారు. వాసెక్టమీ పక్షోత్సవాలవాల్లో భాగంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం పురుషులకు ఎన్ఎస్‌వీ ఆపరేషన్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి, ఆలేరు, రామన్నపేటలలోనూ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. క్యాంపులో ఐదుగురు పురుషులకు ఆపరేషన్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోద, పీవో ఎన్‌సీడీ డాక్టర్ సుమన్‌కళ్యాణ్, మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.